# ఫుడ్ పాయిజన్ అయ్యి తీవ్ర అస్వస్థత కు గురైన వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్)కుత్బుల్లాపూర్:**

గాజులరామారం సర్కిల్ పరిధిలోని భవాని నగర్ వెలోరే అసోసియేషన్ వారు ఏర్పాటు చేసుకున్న ఫంక్షన్ లో ఫుడ్ పాయిజన్ అయ్యి తీవ్ర అస్వస్థత కు గురై సూరారం నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న భవాని నగర్ వెలోరే అసోసియేషన్ వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని, అస్వస్థకు గురైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యం తో మాట్లాడిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్. హాస్పిటల్లో అస్వస్థతకు గురైన వారి కుటుంబ సభ్యులకు,బంధువులకు అధైర్య పడవద్దు అని, త్వరలోనే కోలుకుంటారని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ తో పాటు ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, సాయినాథ్ నేత తదితరులు పాల్గొన్నారు.





# కేసీఆర్, కేటీఆర్ లను కలసిన సాయినందన్ ముదిరాజ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

నూతన సంవత్సర సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి నందన్ ముదిరాజ్ గురువారంరోజున తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను నంది నగర్ లోనీ వారి నివాసం మర్యాద పూర్వకంగా కలిసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శేరిలింగంపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసులో రాష్ట్ర బి ఆర్ ఎస్ నాయకులు మారబోయిన రవియాదవ్ ను కలిసి శాలువ తో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం లో అందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు.




నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శుక్రవారం
02.01.2026


## సభలోకాంగ్రెస్ పార్టీని ఢీకొట్టేందుకు

# కేసీఆర్ ద్విముఖవ్యూహం

- తెలంగాణలోరాజకీయాలుకొత్త మలుపుతిరుగుతున్ననేపథ్యం
- హాట్‌హాట్‌గాసాగనున్నఅసెంబ్లీ శీతాకాలసమావేశాలు
- అసెంబ్లీసమావేశాల్లోబీఆర్ఎస్
- సంధించనున్న కొత్తఅస్త్రాలు
- అధికారపార్టీని ఇరుకునపెట్టేందుకు ద్విముఖవ్యూహం
- కాంగ్రెస్-విపక్షబీఆర్ఎస్ మధ్య రాజకీయాలు వేడెక్కడంఖాయం.







**చెన్నూరి అన్వేషి**

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణలో రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతున్నాయి. రెండేళ్ల తర్వాత అధికార పార్టీపై ఎదురుదాడి కి సిద్ధమైంది బీఆర్ఎస్.

**హాట్‌హాట్‌గా సాగనున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాలు**

ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి జరగనున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాలు హాట్‌హాట్‌గా సాగనున్నాయి. ఈసారి అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర? యించినట్టు సమాచారం.

**అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్**

**సంధించనున్న కొత్త అస్త్రాలు**

వెనుకుండి పార్టీని నడిపించాలని ఆలోచన చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన నందినగర్ నుంచి ఫామ్‌హౌస్‌కి వెళ్లిపోయారు. అంతేకాదు నేతలకు కీలక బాధ్యతలు అప్పగించారు. అసెంబ్లీలో వాయిస్ రైజ్ చేసే నేతలను ఎంపిక చేసుకున్నారు. హరీష్‌రావు, సబిత ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ లకు బాధ్యతలు అప్పగించారు.సభలో ఏ విధంగా వ్యవహరించాలి? పార్టీ తరపున వాయిస్ ఏ విధంగా రైజ్ చేయాలి? ఎలాంటి సమయంలో బాయ్‌కట్ లేదా వాకౌట్ చేసి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలి? అనేదానిపై ఫ్లోర్ లీడర్లతోపాటు మిగతా ఎమ్మెల్యేలకు బుధవారం సాయంత్రం కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు.

**అధికార పార్టీని ఇరుకున పెట్టేందుకు**

**ద్విముఖ వ్యూహం**

నీటి ప్రాజెక్టులపై అధికార పార్టీ సభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని భావిస్తోంది. అందుకు సంబంధించి ముఖ్యమంత్రి సహా మంత్రులు సిద్ధమయ్యారు. వారిని అడ్డుకునేందుకు పక్కాగా స్కెచ్ వేశారట కేసీఆర్. ఎట్టి పరిస్థితుల్లో పీపీ జరగకూడదన్నది బీఆర్ఎస్ ఆలోచనగా తెలుస్తోంది. ఈ విషయంలో అధికార పార్టీని ఏకాకి చేయాలని డిసైడ్ అయ్యారట.

**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు,కృష్ణా?**

**జలాల పంపకాలపై విస్తృత చర్చ**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా? జలాల పంపకాలపై విస్తృతంగా చర్చ జరిగేలా ప్లాన్ చేసిందటబీఆర్ఎస్ హైకమాండ్. సమావేశాలు ప్రారంభం కాగానే ప్రాజెక్టులపై ముందుగా తమ వాదనలు వినిపించాలని భావిస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని బీఆర్ఎస్ పట్టుబడుతోంది. సోమవారం జరిగిన బీఏసీ సమావేశంలో దీనిపై డిమాండ్ చేసింది.గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేవలం అధికార పార్టీ మాత్రమే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది, కాంగ్రెస్ పార్టీకి ఆ ఛాన్స్ ఇవ్వలేదు. ఇప్పుడూ అదే జరగవచ్చని రాజకీయ విశ్లేషకులు మాట. ఆ నేపథ్యంలో వివిధ అంశాలపై సభలో చర్చ జరుగుతున్నప్పుడు కాంగ్రెస్ సభ నుంచి వాకౌట్ చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు.బీఆర్ఎస్ అదే పంథాను అనుసరించడం ఖాయమని అంటున్నారు. లేకుంటే సస్పెండ్ అయ్యే వరకు సభలో గొడవ చేయాలన్నది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోందని అంటున్నారు. ఏదో విధంగా సభ నుంచి బయటకు వచ్చి పార్టీ ఆఫీసులో సాయంత్రం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని భావిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**కాంగ్రెస్-విపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయాలు వేడెక్కడం ఖాయం.**

అసెంబ్లీలో ప్రభుత్వం ఇచ్చే పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ధీటుగా తమ పార్టీ ఆఫీసులో పీపీ ఉండేలా ప్లాన్ చేశారట. బీఆర్ఎస్- కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన కేటాయింపులను బయట పెట్టాలని ఆలోచన చేస్తోంది. ఇక్కడి నుంచి ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలో చేపట్టబోయే భారీ సభల తేదీలను ప్రకటించాలన్నది బీఆర్ఎస్ ప్లాన్. తాము ఇవ్వబోయే పీపీ గురించి తెలంగాణ సమాజం మాట్లాడుకునేలా చేయాలన్నది గులాబీ అధిష్టానం ఆలోచనగా చెబుతున్నారు. మొత్తానికి అధికార కాంగ్రెస్-విపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయాలు వేడెక్కడం ఖాయం.

# ఒకపక్కఎన్నికలు మరోపక్క,న్యూఇయర్ తెగతాగితూగేశారుగా!

- హైదరాబాద్ చరిత్రలోనే2025 లో రికార్డుక్రియేట్ చేయడం రెండోసారి.
- రికార్డుస్థాయిలో మద్యంఅమ్మకాలు మొత్తంమత్తెక్కించేశారుగా!
- తెలంగాణలో ప్రతిఏటారికార్డు సృష్టిస్తున్న మద్యంఅమ్మకాలు
- డిసెంబర్ లో రికార్డుస్థాయి రూ.5,100 కోట్ల మద్యం విక్రయాలు
- లిక్కర్ సేల్స్ పెరగడానికి కారణాలు
- ఎన్నికలు న్యూ ఇయర్ వేడుకలు
- ముందే చెప్పారు కదా! రికార్డు స్థాయిలో డ్రంకన్ డ్రైవ్ కేసులు
- పలు ప్రాంతాల్లో మందుబాబుల హంగామా!పోలీసులకు తలనొప్పి
- మొత్తం1198 మందిపైడ్రంకన్ డ్రైవ్ కేసులునమోదు
- సచివాలయంసహా పలు చోట్ల అర్ధరాత్రి కమీషనర్ సజ్జనార్ కేక్






**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణలో మద్యం అమ్మకాలు ప్రతి ఏటా రికార్డు సృష్టిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోనే ఇదివరకు ఎన్నడూ లేనంతగా మద్యం తాగేశారు మందుబాబులు. భాగ్యనగర చరిత్రలో తొలిసారిగా 2025 డిసెంబర్ నెలలో రికార్డు స్థాయిలో రూ.5,100 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు వివరాలు వెల్లడించారు. మరోవైపు కొత్త ఏడాది సందర్భంగా డిసెంబర్ 30న దాదాపు రూ.375 కోట్లు, డిసెంబర్ 31న ఒక్క రాత్రిలో రూ. 350 కోట్లకు పైగా లిక్కర్ సేల్స్ జరిగినట్లు తెలుస్తోంది. మొత్తంగా డిసెంబర్ డివరి రెండు రోజుల్లో దాదాపు రూ. 750 కోట్లు మద్యం అమ్మకాలు జరిగాయని సమాచారం.

**డిసెంబర్ లో రికార్డుస్థాయి రూ.5,100 కోట్ల మద్యం విక్రయాలు**

కాగా, 2025 డిసెంబర్‌లో చివరి ఐదు రోజుల వ్యవధిలోనే రూ. 1,344 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఇలా ఒకే నెలలో రూ. 5 వేల కోట్లకు మించి లిక్కర్ సేల్స్ జరగడం ఇదే తొలిసారి అని దీన్ని ఆల్‌టైం రికార్డ్‌గా పేర్కొంటున్న నేపథ్యం.2023 డిసెంబర్‌లో నమోదైన మద్యం అమ్మకాల రికార్డు రూ. 4,300 కోట్లను ఈ డిసెంబర్ బ్రేక్ చేసింది. మద్యానికి డిమాండ్ పెరగడంతో సరఫరాలో ఇబ్బందులు లేకుండా ముందుగానే ఎక్సైజ్ శాఖ ప్రణాళికలు వేసింది.

**లిక్కర్ సేల్స్ పెరగడానికి కారణాలు ఎన్నికలు న్యూ ఇయర్ వేడుకలు**

2025 డిసెంబర్‌లో లిక్కర్ సేల్స్ పెరగడానికి పలు కారణాలు ఉన్నాయి. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నిక వేళ మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. దానికి తోడు న్యూఇయర్ వేడుకలు కూడా తోడయ్యాయి. అంతేకాకుండా కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా కొత్తగా ఏర్పాటైనా మద్యం షాపుల్లో అనేక రకాల మద్యం బ్రాండ్లు,ఫ్లేవర్లు అందుబాటు లో ఉంచారట. దీనివల్ల కూడా న్యూఇయర్ వేడుకల వేళ అమ్మకాలు జోరుగా సాగినట్లు అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలు, ఒంటి గంట వరకు బార్లు తెరిచి ఉండేందుకు ఎక్సైజ్ శాఖ అనుమతించింది. అమ్మకాలు మరింత పెరగడానికి ఇవి దోహదం చేశాయి. లిక్కర్ సేల్స్ పెరగడంతో కొత్తగా ప్రారంభించిన మద్యం దుకాణాల యజమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా దీని వల్ల ఎక్సైజ్ శాఖకు గణనీయమైన ఆదాయం లభించిందని అధికారులు వెల్లడించారు.

**2025 డిసెంబర్‌లోమద్యం అమ్మకాలు రికార్డు క్రియేట్,!**

2025 డిసెంబర్‌లోమద్యం అమ్మకాలు రికార్డు క్రియేట్ చేయడం ఇది రెండో సారి. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి. నాలుగు రోజుల్లో దాదాపు రూ. 600 కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

గత సంవత్సరంతో పోలిస్తే లిక్కర్ సేల్స్ 107 శాతం పెరిగాయని చెప్పారు. చలి పులి పంజా విసిరినా బీర్ల అమ్మకాలు జోరుగా సాగడం గమనార్హం. అందుకే నాలుగు రోజుల్లోనే 5.89 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయని అధికారులు చెప్పారు.

**పలు ప్రాంతాల్లో మందు బాబుల హంగామా!పోలీసులకు తలనొప్పి**

హైదరాబాద్ నగరంలో డ్రంకన్ డ్రైవ్ ఘటనలు రికార్డు స్థాయికి చేరాయి. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో పెద్ద సంఖ్యలో మందుబాబులు పోలీసులకు చిక్కారు.

**మొత్తం1,198 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు**

తాజా సమాచారం ప్రకారం ఒక్క హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే మొత్తం 1,198 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు కావడం గమనార్హం. నిన్న రాత్రి నుంచి ఇవాళ తెల్లవారు జాము వరకు నగరవ్యాప్తం గా ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు కొనసాగాయి. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పోలీసులు ఎన్ని హెచ్చరికలు చేసినా లెక్కచేయకుండా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు.

**పలుప్రాంతాల్లో మందు బాబుల హంగామా!పోలీసులకు తలనొప్పి**

పలుప్రాంతాల్లో మందు బాబుల హంగామా పోలీసులకు తలనొప్పిగా మారింది. నాంపల్లి, వనస్థలిపురం వంటి ప్రాంతాల్లో మద్యం మత్తులో ఉన్న వారు హల్‌చల్ సృష్టించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అయినప్పటికీ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి డ్రంకన్ డ్రైవ్‌కు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు బాధ్యతగా వ్యవహరించి రోడ్డు భద్రతకు సహకరించాలని సూచించారు. న్యూ ఇయర్ వేళ గత కొన్ని రోజులుగా డ్రంకన్ డ్రైవ్ హెచ్చరికలు జారీ చేసినమందుబాబులు తీరు మాత్రం మారలేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

**సచివాలయంసహా పలు చోట్లఅర్ధరాత్రిసజ్జనార్ కేక్ కటింగ్**

ఇదిలా ఉండగా నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం అర్ధరాత్రి తెలంగాణ సచివాలయం, చార్మినార్, కేబీఆర్ పార్కు, మెహిదీపట్నంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ కేక్ కట్ చేసి 2026కు స్వాగతం పలికారు. నగర ప్రజలకు, పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల భద్రతే తమకు ప్రాధాన్యమని, నేర రహిత నగరమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజధానిలో మరో కొత్త జిల్లా?

# రంగారెడ్డి రెండుజిల్లాలుగా ఏర్పాటు



**రంగారెడ్డిపరిధిలో అరన్, రూరల్ జిల్లాలుగావిభజించే ఆలోచన**
**- గ్రేటర్ పరిధిలో జిల్లాల పునర్విభజన కు ప్రభుత్వంసన్నాహాలు**
**- హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల బౌండరీలుమార్చేందుకు వివరాల సేకరణ**
**- జీహెచ్ఎంసీలో 27 పట్టణ స్థానిక సంస్థలు**
**- అబ్దుల్లాపూర్‌మెట్ మండలంపై నిర?యం పెండింగ్?**

**చెన్నూరి అన్వేషి**
**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన విధంగానే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. నూత నంగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు, జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మార్చిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్లుగా సమాచారం. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల బౌండరీలను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని తెలిసింది. నూతనంగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఓ కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నట్లుగా తెలిసింది. వీటికి సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్లు సమాచారం.

**హైదరాబాద్ జిల్లాలో పలుమార్పులు, చేర్పులు**

హైదరాబాద్ జిల్లాలో పలు మార్పులు చేర్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రస్తుతం ఈ జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నట్లుగా తెలుస్తోంది. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని మల్కాజ్గిరి ప్రాంతంలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలు ప్రస్తుతం ఉండగా, ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ(గ్రేటర్ హైదరాబాదా మున్సిపల్ కార్పొరేషన్) పరిధి ఎంత వరకు ఉంటుందో అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానున్నట్లుగా తెలుస్తోంది.

**అబ్దుల్లాపూర్‌మెట్ మండలంగురించి నిర?యం పెండింగ్?**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో విస్తరించి ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో జిల్లా అంత వరకు విస్తరించనున్నట్లుగా తెలుస్తోంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని హయత్‌నగర్, సరూర్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్ (రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్ (హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియో జకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా అది జీహెచ్ఎంసీ పరిధి దాటి ఉండడం వల్ల ఈ మండలంపై ఇంకా నిర?యం తీసుకోలేదు.









**రంగారెడ్డిపరిధిలో అరన్, రూరల్ జిల్లాలుగావిభజించే ఆలోచన**

రంగారెడ్డి జిల్లా పరిధి విస్త ృతంగా ఉండడం, జిల్లా పరిధిలో పలు ఐటీ కంపెనీలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడం వల్ల అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నట్లుగా సమాచారం. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లుగా తెలుస్తోంది. జనగణన(సెన్సస్)-2027లో భాగంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు దేశవ్యాప్తంగా హౌసింగ్ సెన్సస్ నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది జనవరి చివరలోపు పునర్విభజన ప్రక్రియను చేపట్టనున్నామని సీనియర్ ఐఏఎస్ అధికారి ఒకరు వెల్లడించారు.

**జీహెచ్ఎంసీలో 27 పట్టణ స్థానిక సంస్థలు**

హైదరాబాద్ మహానగరం బ ృహత్ నగరంగా మారిందనే విషయం తెలిసిందే. ఈ జీహెచ్ఎంసీ విస్తరణ ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం వారం రోజుల వ్యవధిలోనే మొత్తం తంతు పూర్తి చేసింది. ఔటర్ రింగ్ రోడ్డును (ఓఆర్ఆర్) ఆనుకొని ఉన్న 20 పురపాలక సంఘాలు, 7 నగరపాలక సంస్థలను జీహెచ్ఎంసీలో(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో హైదరాబాద్ మహానగర సరిహద్దులు అనేవి ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాయి.

# విధులకుడుమ్మా కొడుతున్న టీచర్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయానికి సమీపంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయులు తరచుగా విధులకు డుమ్మాలు కొడుతుండడం విశేషం. తెలుగు పండితునిగా పనిచేస్తున్న శంకర్ రాథోడ్ అనే ఉపాధ్యాయుడు గత కొన్ని నెలలుగా పాఠశాలకు వస్తూ, పాఠశాల సమయంలోనే మధ్యలో బయటకు వెళ్తూ ఇతర పనులు చేసుకుంటూ సరిగ్గా విధులకు హాజరు కాకపోవడం గమనార్హం. హాజరు పట్టికలో మాత్రం హాజరు ఉంటుంది. కానీ పాఠశాలలో మాత్రం ఉపాధ్యాయులు ఉండరు. పాఠశాలలోని ఉపాధ్యాయులు అడ్జస్ట్మెంట్ రూపంలో విధులకు హాజరవుతూ, డూమ్మాలు కొట్టడం విశేషం. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అక్బర్ ఇతనికి సహకరిస్తుండడం కొసమెరుపు. ఇలా గత కొన్ని నెలలుగా జరుగుతున్న మండల విద్యాశాఖ అధికారి గాని, జిల్లా విద్యాశాఖ అధికారి గాని పట్టించుకోవడం లేదు. ఈ విషయాలను గమనించే తెలంగాణ ప్రభుత్వం ఎఫ్అర్ఎస్ ఫేషియల్ రికగ్నిషన్ ఆప్ తీసుకొచ్చి ఉపాధ్యాయుల ముఖ కవలికలతో కచ్చితంగా హాజరును నమోదు చేయడం చేస్తుంది. అయినప్పటికీ ఉపాధ్యాయులు ఉదయం వచ్చి హాజరు వేసుకొని వెనువెంటనే పాఠశాల నుంచి బయటకు వెళ్లి తమ పనులు పూర్తిచేసుకుని సాయంత్రం తిరిగి వచ్చి హాజరు వేసుకోవడం విశేషం. ఉపాధ్యాయులు పాఠశాలలకు వచ్చి పిల్లలకు పాఠాలు చెప్పడం పక్కన పెడితే, అసలు విధులకే సరిగ్గా హాజరు కాకపోవడం ఆలోచించాల్సిన విషయం. ఈ విధంగా కొంతమంది ఉపాధ్యాయులు చేస్తున్న పనికి మొత్తం ఉపాధ్యాయులకు చెడ్డపేరు రావడం బాధాకరం. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేకంగా ఇలాంటి పాఠశాలలపై ద ృష్టి పెట్టిన ఉపాధ్యాయులు ఇప్పటికీ మారకపోవడం గమనార్హం. ఇలాంటి ఉపాధ్యాయులను తక్షణమే సస్పెండ్ చేయాలని తోటి ఉపాధ్యాయ సంఘాలు కూడా కోరడం గమనార్హం. ఇప్పటికైనా ఇలాంటి వారిపై విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.




## నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరించిన ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 1:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభిమానులు "రవి అన్న యువసేన"పేరుతో నూతన సంవత్సర -2026 కేలండర్ ను ప్రచురించారు. నూతన సంవత్సరం సందర్భంగా యువసేన సభ్యులు పదేళ్ల నుంచి కేలండర్ ప్రచురించి రవిచంద్ర చేత ఆవిష్కరింపజేస్తున్నారు. అలాగే,ఈ ఏడాది కూడా ప్రచురించిన కేలండర్ ను గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర సన్నిహితులు గుండ్లపల్లి శేషగిరిరావు,ఆకుల శ్రీనివాస్,యువసేన సభ్యులు నానబాల హరీష్,గౌరీశెట్టి వినోద్,గురుజాల అరవింద్,తట్టమర్తి కిరణ్,ఇండ్ల శ్రీకాంత్,సల్లా నిరంజన్,యరగాని కిరణ్,మునుగంటి భార్గవ్,జిల్లపల్లి ఉపేందర్,డీ.గణేష్,నానబాల నరేందర్,దన్నన దుర్గాప్రసాద్,మంకెన అజయ్ షేక్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నానబాల హరీష్ తదితరులు ఎంపీ వద్దిరాజును శాలువాలతో సత్కరించి,పుష్పగుచ్ఛమిచ్చారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా మిఠాయిలు పంచుకుని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.




## అథ్లెటిక్స్ ఆరోగ్యాన్ని జీవన ప్రమాణాన్ని పెంపొందిస్తాయి

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్)కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద డిసెంబర్ 27,28 లో కరీంనగర్లో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ కాంపిటీషన్ లో సత్తా చాటిన మేడ్చల్ జిల్లాకు చెందిన నేషనల్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యుల బ ృందం అధ్యక్షులు, వెటరన్ క్రీడాకారుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా మర్రి లక్ష్మణ్ రెడ్డి కరీంనగర్ లో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ కాంపిటీషన్ లోని వాకింగ్, రన్నింగ్, జావలిన్ త్రో, లాంగ్ జంప్, హై జంప్ వంటి భాగాలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను పరిచయం చేయగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ క్రీడాకారులను అభినందించారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... అథ్లెటిక్స్ మనలోని మానసిక ధైర్యాన్ని పెంపొందించడంతో పాటు శారీరకధ ృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రత్నకుమార్, శ్రీలక్ష్మి, లక్ష్మణ్ రావు, కోశాధికారి డి.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి చర్చిస్తాం

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్)కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని కలిసిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హెచ్ 143 టీజెఎఫ్ కమిటీ సభ్యులు.... జర్నలిస్టులను విభజిస్తూ అక్రిడేషన్లలో ప్రభుత్వం కోత పెడుతూ తీసుకువచ్చిన జీవో 252 ను సవరించడంతో పాటు హెల్త్ కార్డులు, ఇంటి స్థలాల కేటాయింపు వంటి సమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ,బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద ను కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గారు జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో లేవదీసి చర్చిస్థాననీ ఎమ్మెల్యే హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొలెపాక వెంకట్, నమస్తే తెలంగాణ జిల్లా స్టాపర్ రామారావు, భరత్ కళ్యాణ్, రవికిరణ్ జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎర్రోళ్ల బాబు, ఎర్రోళ్ల క ృష?, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కంచర్ల పవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మియాపూర్ నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ చెందిన కంచర్ల పవన్ రెడ్డి పుట్టినరోజు సందరరేగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కలిసి హ ృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు కంచర్ల పవన్ రెడ్డి పుట్టినరోజు సందరరేగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హ ృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ బద్దంగా శాలువాతో ఆయనను సత్కరించారు.



## సిపిఐ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్)కుత్బుల్లాపూర్:**

నూతన సంవత్సర వేడుకలను నేడు జగతగిరిగుట్ట సిపిఐ కార్యాలయ ఎదురుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సహాయ కార్యదర్శులు హరినాథ్ రావ్, రాములు,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్ నాయకులు సహదేవ్ రెడ్డి,దుర్గయ్య,వెంకటేష్,రాంరెడ్డి, ఇమామ్,రాజు, నర్సింహ, నర్సయ్య,శ్రీనివాస్ చారీ,నగేష్ చారీ,వెంకట చారీ,శివ,క ృష?,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## 88 మంది పేదలకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

### - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,జనవరి1 నీలగిరివార్త :**

తాండూరు నియోజకవర్గంలోని 88 మంది పేదలకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన 88 మంది లబ్ధిదారులకు గురువారం రూ. 39,56,000/- విలువ గల చెక్కులను తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక నాయకులతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో తాండూరు నియోజకవర్గం ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు బాసటగా నిలిచేందుకే ప్రభుత్వం కందులు కొనుగోలు

### - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,జనవరి 1 నీలగిరి వార్త :**

రైతులకు బాసటగా నిలిచేందుకే ప్రభుత్వం కందులు కొనుగోలు చేస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు.గురువారం తాండూరు మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ, నాఫెడ్, సెర్ప్ సంస్థ సహకారంతో కందుల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందిస్తూ ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్, డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవిగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి,నాయకులు వెంకట్రాములు గౌడ్, పటేల్ కిరణ్ కుమార్, ప్రభాకర్ గౌడ్, నాగప్ప, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పద్మశాలి సంఘం నేతలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్)కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గం మరియు గాజులరామారం పద్మశాలి సంఘానికి చెందిన నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం మంత్రి సత్యనారాయణచేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమం లో కత్బుల్లాపూర్ ప్రెసిడెంట్ బేతి గోపాల్ ,మునిపల్లి జనార్దన్ సలహాదారులు,గుదే రాజశేఖర్ ఉపాధ్యక్షులు సారంగి అశోక్, సీనియర్ జర్నలిస్ట్ లు ఈనాడు శ్రీనివాస్, టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సీఎం శ్రీ రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే,

### - కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్)కుత్బుల్లాపూర్:**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని సెక్రటేరియట్ లో కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగే పలు అభివృద్ధి పనుల గురించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

### - ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ కుటుంబం మొత్తం ఒక కుటుంబంలా ఐక్యంగా ఉండాలని, పరస్పర సహకారం, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, 2025 సంవత్సరంలో ఎన్నికల బందోబస్తు, కేసుల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రత చర్యల అమలులో జిల్లా పోలీస్ సిబ్బంది చూపిన అంకిత భావం, సమర్థత అభినందనీయమని తెలిపారు. ప్రత్యేకించి క్లిష్ట పరిస్థితుల్లోనూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించిన అధికారులను, సిబ్బందిని ప్రశంసించారు. 2026 సంవత్సరంలో కూడా అదే ఉత్సాహం, నిబద్ధతతో పని చేస్తూ, కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ టూల్స్, సైబర్ అవగాహనను మరింత విస్తృతంగా ఉపయోగించి నేరాలను నియంత్రించాలని సూచించారు.



ప్రజలకు మరింత సమర్థవంతమైన, వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, పోలీస్ వ్యవస్థపై విశ్వాసం మరింత పెంచేలా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ , డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొని నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

## రక్తదానం మహాదానం అనే పదానికి నిర్వచనం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

### - బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ సంపత్ కుమార్



రక్త ధానం చేస్తున్న సంపత్ కుమార్

**తాండూరు,జనవరి 1 నీలగిరి వార్త :**

రక్తదానంతో ఎంతో మంది జీవితాల్లో చిరునవ్వు నింపిన ప్రాణదాత డాక్టర్ సంపత్ కుమార్. 31-12-2025 నాడు బుధవారం రాత్రి 11:00గంటలకు హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10 లో గల స్టార్ హాస్పిటల్ నందు ఖమ్మం వాస్తవ్యులు సిరపురపు వెంకటేశ్వరరావు కు ఓపెన్ హార్ట్ సర్జరీకి క్రిటికల్ పొజిషన్లో - నెగెటివ్ రక్తం అవసరమని పేషంట్ యొక్క సిస్టర్ ప్రవళిక సోషల్ మధ్యమాల ద్వారా డాక్టర్ సంపత్ కుమార్ ఫోన్ నెంబర్ తెలుసుకొని హైదరాబాద్ వాస్తవ్యులు బియ్యని పెద్ద భరత్ రెడ్డి ద్వార తెలపడంతో వెంటనే స్పందించి అర్ధరాత్రి అని కూడా చూడకుండా బయలుదేరి 164వ సారి రక్తదానం చేసిన తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీవీజీ ఫౌండేషన్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ సార్. ....,......

ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు గారి కుటుంబ సభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ సార్ గారికి ఎంతో అభిమానించి మీకు మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలుపడం జరిగింది............

అలాగే వెంకటేశ్వరరావు గారి కుమారుడు సాయి %ఖూూా% లో ఉండడంతో డాక్టర్ సంపత్ కుమార్ సార్ గారికి ఫోన్ చేసి సార్ మీరు చేసిన సహాయాన్ని నేను ఎల్లప్పుడూ మర్చిపోను నేను ఇండియా వచ్చిన వెంటనే తాండూర్ వచ్చి మీ



ఇంటికి వచ్చి కలుస్తానని చెప్పడం జరిగింది...... మీలాంటి వ్యక్తులకు ఆ దేవుడు నిండు నూరేళ్లు అష్ట ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాల ఆశీర్వదించాలని కోరుకుంటున్నామని సాయి గారి కుటుంబ సభ్యులు తెలపడం జరిగింది.అలాగే స్టార్ హాస్పిటల్ డాక్టర్స్ కూడా డాక్టర్ సంపత్ ని అభిమానించడం జరిగింది.

## పి ఎ సి చైర్మన్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ ,టీం సభ్యులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

నూతన సంవత్సర సందరాన్నీ పురస్కరించుకుని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధి ని ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ గాంధీ కి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ చెందిన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు లు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం సదావేనకు చిహ్నం గా నిలిచింది.



## నూతన సంవత్సర వేడుకలలో ఆపశృతి

### - బిర్యానీ తిని ఒకరి మృతి.... - పలువురికి అస్వస్థత....

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్)కుత్బుల్లాపూర్:**



నూతన సంవత్సర వేడుకలలో తీవ్ర విషాదం మిగిల్చింది.జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గల భవాని నగర్ లో నివాసం ఉండే పాండు (53)మృతి చెందగా సుమారు మరో 15 మంది అస్వస్థత కు గురి అయి ప్రయివేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.నూతన సంవత్సర వేడుకలలో ఫుడ్ పాయిజన్ అయి తీవ్ర అస్వస్థత గురైన కుటుంబాలను మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్, కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పరామర్శించారు.సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని హాస్పిటల్ వారితో మాట్లాడి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు. ఫుడ్ పాయిజన్ అయిన కారణాలను త్వరగా ఇవ్వాలని ఏ సి పి నరేష్ రెడ్డి గని సీఐ మల్లేష్ గారిని సిఐ వెంకటేష్ ని వెనివెంటనే స్పందించి వారికి హెల్ప్ చేసిన పోలీస్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.



## ఎమ్మెల్యే కేపీ వివేకానంద కు ఆంగ్ల నూతన సంవత్సరంశుభాకాంక్షలు తెలిపిన పుప్పాల భాస్కర్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్)కుత్బుల్లాపూర్:**

ఆంగ్ల నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకొని, బీఆర్ఎస్ పార్టీ విప్, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జిహెచ్ఎంసీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , రుద్ర అశోక్ మరియు పోలే శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, యువత ఐక్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని, కొత్త సంవత్సరంలో మరింత ఉత్సాహంతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారులి .



## ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోలీసులు

**తాండూరు,జనవరి 1 నీలగిరి వార్త :**

తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి తాండూరు పోలీసులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం తాండూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ని తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య, సీఐ లు సంతోష్ కుమార్, ప్రవీణ్ కుమార్, తాండూరు, కరణ్ కోట్, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్ ఎస్ ఐ లు కలిసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.



# వీధి నిర్వహణలో ఉన్న పోలీసులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న జనచైతన్య ట్రస్ట్ సభ్యులు

నీలగిరి వార్త హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్ లో జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్ధరాత్రి వీధి నిర్వహణలో ఉన్న సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,పోలీసు సిబ్బందితో కలిసి 2026వ,సంవత్సరం ఆగమనం సందరరేగా కేక్ కటింగ్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందరరేగా నూతన సంవత్సర వేడుకల్లో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి మోహన్ ప్రజలకు సూచించారు.నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని కోరారు.ఈ క్రొత్త సంవత్సరం సందరరేగా ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని,కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని అన్నారు.జనచైతన్య ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ప్రపంచ మంతా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతిభద్రతల పరిరక్షణ కోసం కాపలా కాస్తుంటారని, ఎండ, వాన ,రేయి, పగలు, అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగలను త్యజించి,ప్రజల శ్రేయస్సును కాపాడుతూ స్నేహ పూర్వకంగా (ఫ్రెండ్లీ) పోలీసులుగా వ్యవహరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి,పిల్లి శివశంకర్, కుక్కడపు సాయి,ఇంజమూరి జయంత్ తదితరులు పాల్గొన్నారు.



# నది జలాల వాటాలపై బిఆర్ ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారు

**- తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి , కాంగ్రెస్ ప్రభుత్వంలో క ృష?గోదావరి జలాల విషయంలో అన్యాయం జరుగు తుందని మాట్లాడటం హాస్యాస్పదమని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆయన నివాసం లో జరిగిన విలేకరుల సమావేశంలో పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒకే అంశాన్ని పదేపదే చెప్పి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నెరవేర్చకుండా మోసం చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క ృష?, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం న్యాయపోరాటం, రాజకీయ పోరాటం రెండూ చేస్తూ ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల వనరుల శాఖ మంత్రిని కలిసి, క ృషా?%--%గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా కోసం పదేపదే పోరాటం చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో కలిసి రాయలసీమను 'రత్నాలసీమ'గా మారుస్తామని చెప్పి, గోదావరి జలాలను వారికి కట్టబెట్టింది నిజం కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణకు రావాల్సిన క ృషా? జలాల్లో పూర్తి వాటాను డిమాండ్ చేయకుండా, 295 టీఎంసీలు చాలని ఉత్తరం ఇచ్చింది మీరు కాదా? అని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును సరైన ప్రణాళికతో, గ్రావిటీ ఆధారంగా నిర్మించి ఉంటే ఈరోజు తెలంగాణ మొత్తం సస్యశ్యామలంగా మారేదని, కానీ ఇంజినీరింగ్ అవతారం ఎత్తి లక్ష కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడి ప్రాజెక్టును నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. సూర్యాపేట జిల్లా కు వచ్చే నీళ్లు కాళేశ్వరం ద్వారా కాదు, శ్రీరామ్ సాగర్ %--% పోచంపాడు ద్వారా వస్తున్నాయని ఇంజినీర్లు, మేధావులు స్పష్టంగా ప్రకటించారని గుర్తు చేశారు. నూతన సంవత్సరం సందరరేగా సూర్యాపేట జిల్లా ప్రజలకు,తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ టూరిజం శాఖ తరపున, కాంగ్రెస్ పార్టీ పక్షాన హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఉండ్రుగొండ అభివ ృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ షఫివుల్లా, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, యాట వెంకన్న, ధర్మా నాయక్, నేరెళ్ళ మధు బైరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కలకోవ గ్రామకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**- కేక్ కట్ చేస్తున్న మండల కాంగ్రెస్ పార్టీనాయకులు కొంపెల్లి వీరబాబు గౌడ్, గన్నా నరసింహారావు**

**- కలకోవ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్**

మునగాల, ప్రతినిధి నీలగిరివార్త:

జనవరి 01

మునగాల: మండల పరిధిలోని కలకోవ గ్రామంలోనూతన సంవత్సర సందరరేగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బొడ్రాయి సెంటర్ నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసినారు, వ్యాపారస్తులకు, విద్యార్థులకు, యువకులకు, మహిళలకు, మేధావులకు, కలకోవ గ్రామ ప్రాంత ప్రజలకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఇందులో భాగంగా స్థానిక స్థానిక బొడ్రాయి సెంటర్ వద్ద కేక్ కట్ చేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు కొంపెల్లి వీరబాబు గౌడ్, గన్న నరసింహారావు, ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్, ఆధ్వర్యంలో స్థానిక బొడ్రాయి సెంటర్ వద్ద కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, జిల్లామంత్రి నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సహకారంతోప్రభుత్వం నుండి అనేక నిధులు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుదామని, అంతేకాకుండా అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతామని కలకోవ ప్రాంత ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని క ృపతో అన్ని అభివ ృద్ధి పనులు పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీసర్పంచ్ మండవ సత్యనారాయణ, వార్డు మెంబర్స్ అమరగాని వీరబాబు, పాతకోట్ల రమణ సోమయ్య, బొడ్డుపల్లి సావిత్రమ్మ శ్రీనివాస్, సిద్దుల వీరయ్య, పనస లింగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పనస పెద్ద శ్రీను, పనస శ్రీను, కుదుముల వీరయ్య, దొంతగాని రవిబాబు,జూకూరి ప్రవీణ్, కదారి అమరయ్య, పల్లె శ్రీరాములు,సురభి రామ చంద్రయ్య,సిద్దుల నాగేశ్వరరావు, గద్దల వీరబాబు కమలమ్మ,తొండల ఉప్పలయ్య, కొంపెల్లి లక్ష్మణ్,పాతకోట్ల వెంకటేశ్వర్లు, మామిడి మైసయ్య,అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





# బహుజనుల చైతన్యంతోనే రాజ్యాధికారం సాధ్యం

**- టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్**

**- నూతన సంవత్సరం సందరరేగా కేక్ కటింగ్**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

బహుజనుల చైతన్యంతోనే రాజ్యాధికారం దక్కుతుందని మేమెంతో మాకంత వాటా దక్కేంతవరకు పోరాటం చేస్తామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలో టిఆర్పీ పార్టీ కార్యాలయం లో నూతన సంవత్సర సందరరేగా గురువారం జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఎస్సీ , ఎస్టీ ,బి సి, మైనార్టీ వర్గాల అందరికీ ఈ ఏడాది అంతా శుభాలు కలగాలని, ఏడు దశాబ్దాలకు పైగా సింహభాగం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాల ప్రజలను అగ్రకులాలు పావులుగా వాడుకోవడం వలన బహుజనులు అధికారానికి దూరమయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. మెజార్టీ ప్రజలకు రాజ్యాధికారంలో వాటా దక్కాలని బీసీల పక్షపాతి టిఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పార్టీ ఏర్పాటు చేసి 100 రోజులు పూర్తయిందని ఎన్నో గొప్ప విజయాలు సాధించామని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ప్రతి ఏడాది 20 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రవేశపెడతామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందేలా టీఆర్పీ వ్యూహ రచన చేస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో బహుజన కులాల కు ఫలాలు దక్కేలా రాజ్యాధికారం దిశగా అగ్రకులాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య యాదవ్,కోల కరుణాకర్, లింగాల సైదులు, జానకి రాములు, మల్లేష్, వర్రె కవిత,మీర్ పర్వీన్,బాల్మీకి దీపమాల, సంజన,బొమ్మగాని సైదులు, కుంభం వెంకన్న యాదవ్, వల్లాల వెంకట్ యాదవ్, చింతకాయల జానయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, కలగాని వెంకన్న ఎండీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు



# దేవరకొండ ఆర్టిసి డిపోలో భద్రతా వారోత్సవాలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపోలో గురువారం రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు డిపో మేనేజర్ విజయకుమారి తెలిపారు. ముఖ్య అతిధిగా దేవరకొండ ఎస్ఐ నారాయణరెడ్డి హాజరై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. అందరి సహకారంతోనే రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని పలు సూచనలు చేశారు. డిపో మేనేజర్ విజయకుమారి మాట్లాడుతూ.. రోడ్డు భద్రతకు ఆర్టీసీ సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. డిపోలో ఎప్పటికప్పుడు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ప్రత్యేక శిక్షణతో అవగాహన కల్పిస్తూ.. జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని అన్నారు. ఈ సందరరేగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష?య్య, వెలోరే బోర్డు మెంబర్స్ పాపరాజు, సమద్ తదితరులు పాల్గొన్నారు.




# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జై శ్రీరామ తాపీ కార్మిక సహకార సంఘం

దేవరకొండ నీలగిరి వార్త

ప్రజల సమస్యలను తీర్చడం కోసం ప్రజాక్షేత్రంలో ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి తమ కార్మిక మేస్త్రి లు కూలీలకు హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు దేవరకొండ పట్టణ జై శ్రీరామ తాపీ కార్మిక సహకార సంఘం అధ్యక్షులు శిరముని రాములు అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 2025 డిసెంబర్ నెలలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించగా ఆయా గ్రామపంచాయతీలలో రిజర్వేషన్ల కు అనుగుణంగా తమ మేస్త్రీలు కూలీలు సర్పంచులుగా ఉపసర్పంచలుగా వార్డు సభ్యులుగా ఎన్నిక కాబడిన సందరరేగా పురస్కరించుకొని నూతన సంవత్సరం 2026 గురువారం స్థానిక కోదండ రామాలయంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి గ్రామాల అభివ ృద్ధి కోసం పని చేయాలని తెలియజేశారు. ఈ సందరరేగా కొండమల్లేపల్లి మండలంలోని గాంధీనగర్ సర్పంచిగా బొడిగపాక వెంకటయ్య, ఉప సర్పంచ్ గా బత్తుల సత్యనారాయణ, ఎన్నిక కాగా కొండ భీమనపల్లి రెండవ వార్డు మెంబర్స్ అందుగుల వెంకటయ్య, ముదిగొండ సాలయ్య, ఒకటవ వార్డు , ఐదవ వార్డు, కాసారం , నల్లగాసు ఎల్లయ్య , వైదోని ఒంపు రెండవ వార్డ్ మెంబర్గా, గాంధీనగర్ ఒకటవ వార్డు మెంబర్గా పేట లింగయ్య, గాంధీనగర్ నాలుగో వార్డ్ జక్కుల మదర్ , ఘాజీ నగర్ అరవవార్డు మెంబర్గా పేట కిరణ్ లు ఎన్నిక కాబడ్డారని ఆయన తెలిపారు.



# పెనుయేలు సంస్థ సేవలు అభినందనీయం

**- క్రైస్తవులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించిన గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 1

మునగాల:మునగాల మండల కేంద్రంలో అతిపెద్ద క్రైస్తవ సంస్థగా పేరుపొందిన పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ జె. సుదర్శనం చేస్తున్న సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పెనుయేలు కుటుంబ నూతన సంవత్సర వేడుకకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నూతన సంవత్సరంలో క్రైస్తవులు అందరూ సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆత్మీయంగా కూడా ఎదగాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ మీడియా కన్వీనర్ జె జె సామ్యూల్ సన్ క్రైస్తవుల కొరకు అడిగిన సమస్యలను ఆమె తీర్చేందుకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో క్రైస్తవ భవన్ నిర్మాణానికి, క్రైస్తవుల స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి, రానున్న ఎలక్షన్స్ లో మండలంలోని క్రైస్తవులకు కో ఆప్షన్ పదవిని నియమించేందుకు క ృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో పెనుయేలు సంస్థ అధ్యక్షులు జె జె శామ్యూల్ సన్, జె. ప్రవీణ్, ఎం రాజేష్, జి ప్రభాకర్, లూకా, సుధాకర్, ఉదయ్, డాక్టర్ యశ్రోన్, సుదర్శన్, ఎలీషా, సమూయేలు, సంఘపెద్దలు, సంఘ నాయకులు, దాదాపు 2000 మందికి పైగా క్రైస్తవులకు అన్నదానం నిర్వహించారు.





# దేవరకొండ డిపో నుండి రాత్రి 8 గంటలకు మినీ బస్ స్టేషన్ నుండి బస్సు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ మినీ బస్ స్టేషన్ నుంచి డిండి మండల కేంద్రానికి రాత్రి 8 గంటలకు నూతనంగా బస్ సౌకర్యం కల్పించినట్లు డిపో మేనేజర్ విజయకుమారి గురువారం తెలిపారు. ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు ప్రతి రోజు రాత్రి 8 గంటలకు దేవరకొండలో బయలుదేరి వయా చెర్కుపల్లి మీదుగా డిండికి చేరుకుంటుందని అన్నారు. మరుసటి రోజు ఉదయం 5.15 గంటలకు డిండి నుంచి బయలుదేరుతుందన్నారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రపంచ శాంతి కోసం మాహా యజ్ఞం

- త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క ృషా?జిల్లాలోని కోదూరు మండలం ఉల్లిపాలెం గ్రామంలోని శ్రీమన్నారాయణ స్వామి వారి దేవస్థానంలో రాజగోపుర కుంభప్రోక్షణ సందరరేగా నిర్వహించే శ్రీమన్నారాయణ మహా యజ్ఞంలో భక్తులందరూ భాగస్వాములు కావాలని త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందరరేగా భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. మానవ జీవితంలోని నిత్యం ఉండే ఒత్తిడి, కష్టాల నుండి ఉపశమనం పొంది, మానసిక శాంతిని పొందడానికి దైవభక్తి ఒక మార్గమని అన్నారు. దేవునిపై భక్తి పెరిగేకొద్దీ సన్మార్గంలో నడుస్తూ సరైన జీవనాన్ని కొనసాగిస్తామన్నారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను, నష్టాలను ఎదుర్కొనేందుకు దైవభక్తి తోడ్పడుతుందన్నారు. మహా యజ్ఞంను విజయవంతం చేసేందుకు భక్తులందరూ వివిధ రూపాలలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం కమిటీ అద్యక్ష కార్యదర్శులు సింగిరి కొండ రవీందర్, ఈగ వెంకటేశ్వర్లు, వెంపటి సురేష్, పోలా రాధాక ృష?, నరేంద్రుని విద్యాసాగర్, చల్లా లక్ష్మయ్య, గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, పసుపర్తి క ృష?మూర్తి, అడ్వకేట్ శశిధర్, కలకోట లక్ష్మయ్య, బచ్చు పురుషోత్తం , వికాస తరంగిణి, వాసవి మాత భక్తులు పాల్గొన్నారు .



# కాలు కొట్టేసిన మేస్త్రి అన్వర్ కు 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం

- జై శ్రీరామ తాపీ కార్మిక సహకార సంఘం ఆధ్వర్యంలో అన్వర్ కు ఆర్థిక సహాయం

దేవరకొండ నీలగిరి వార్త

మేస్త్రి అనారోగ్యానికి గురై కాలు కొట్టేయడంతో ఇంటికే పరిమితమైన మేస్త్రిని ఆదుకోవడం కోసం దేవరకొండ జై శ్రీరామ తాపీ కార్మిక సహకార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు చిరమోని రాములు 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు ఈ సందరరేగా అధ్యక్షులు మాట్లాడుతూ రేక్కాడితే కానీ బొక్క కాదని దీనస్థితిలో కుటుంబ పోషణ కష్టంగా మారడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న అధ్యక్షులు చందాలు పోగుచేసి అన్వర్ కు అందజేశారు. ఈ సందరరేగా అన్వర్ తనకు సహాయం అందించడానికి క ృషిచేసిన అధ్యక్షులకు అందించిన ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



# తెలంగాణరాష్ట్ర ఎన్నికలకమిషన్ గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025

- సర్పంచ్ మరియు వార్డుమెంబర్లుగా పోటీచేసిన అభ్యర్థులుఅందరూ"
- ఎన్నికల ఖర్చులు ఓచర్లు,బిల్లులుపూర్తి వివరాలు" మండలపరిషత్ కార్యాలయంలో అందజేయాలి" - ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:

జనవరి 01



మునగాల:తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025 సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లుగా పోటీ చేసిన అభ్యర్థుల అందరూ ఎన్నికల ఖర్చులు రిజిస్టర్లు బ్యాంక్ అకౌంట్లు మరియు ఓచర్లు బిల్లులు పూర్తి వివరాలు నామినేషన్ సమర్పించిన రోజు నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రోజు వరకు చేసినటువంటి ఎన్నికల ఖర్చులు మీ ఎన్నికల రిజిస్టర్ నందు నమోదు చేసి ప్రతి వ్యయానికి సంబంధించిన బిల్లు రసీదును మరియు ఎన్నికల కోసం ఓపెన్ చేసిన నిర్వహించిన బ్యాంకు ఖాతా పాస్ పుస్తకం కాపీ మరియు స్టేట్మెంటు ప్రతులను జతపరచి స్వయంగా లేదా మీ ఎన్నికల ప్రతినిధి,అధిక ృత ప్రతినిధి ద్వారా ఈనెల ఐదో తేదీలోగా మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి కార్యాలయం నందు తప్పనిసరిగా సంతకం చేసి సమర్పించవలసింది గా తెలియజేయునైనది మరియు రెండుసార్లు నోటీసులు అందరు అభ్యర్థులకు అందజేయమైనది ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 45 రోజుల్లోగా తెలంగాణరాష్ట్ర ఎన్నికల కమిషన్ కు సమర్పించవలసి ఉన్నది లేనిచో అనర్హులుగా ప్రకటించబడును కావున అందరూ వెంటనే ఎన్నికల ఖర్చుల వివరాలు కార్యాలయంలో సమర్పించుటకు ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ కోరనైనది ....

# సుధాకర్ పివిసి క్యాలెండర్ ఆవిష్కరణ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

వైట్ హౌస్ లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ వ్యాపారవేత్త, సుధాకర్ పివిసి కంపెనీ ఎండి,సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహాదేవ్, సుధా బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరెణి చంద్రశేఖర్, పివిసి అచ్యుత శర్మ లు పాల్గొన్నారు .... ఈ సందరరేగా సుధాకర్ పివిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.




# బాలెంల గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి

- నూతన సంవత్సరం బాలెంలలో స్వఛ్ఛభారత్ ఏర్పాటు చేయడం అభినందనీయం
- తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-






బాలెంల గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందరరేగా బాలెంల గ్రామంలో స్వఛభారత్ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో సర్పంచ్ గాలి మమత నగేష్ ఆధ్వర్యంలో స్వఛభారత్ పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ గా ప్రమాణం స్వీకారం చేసిన మరుక్షణమే గాలి మమత నగేష్ పారిశుధ్యం, స్వచ్ఛత, వీధిలైట్ల ఏర్పాటులపైనే నా తొలి సంతకం చేస్తున్నట్టు తెలియజేశారని,దానిలో భాగంగానే దాతల సహకారంతో నిన్న బాలెంల స్టేజ్ నుండి ప్రైమరీ స్కూల్ వరకు వీధిలైట్స్ ఏర్పాటు చేశారని అన్నారు. నూతన సంవత్సరంను పురస్కరించుకొని గ్రామంలో పారిశుధ్యం సమస్యలను రూపుమాపడానికి ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. జాతీయ స్థాయిలో బాలెంలను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందిస్తానని, ప్రజల్లో పారిశుధ్యం, స్వఛతే అంశాలపై అవగాహన కల్పించి వీధి వీధికి డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయించడానికి, అలాగే కోతుల సమస్యలను లేకుండా చేయడానికి క ృషి చేస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో 50 వేల రూపాయలతో అభివ ృద్ధి పనులను మా అన్నయ్య పటేల్ శ్రీధర్ రెడ్డి స్వంత నిధుల నుండి భరిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, సర్పంచ్, వార్డ్ మెంబర్లకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పటేల్ శ్రీధర్ రెడ్డి, బాలెంల గ్రామ కార్యదర్శి రాజు, డా. రామ్మూర్తి యాదవ్, గట్టు శ్రీనివాస్, షఫీ అలీ, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, యాట ఉపేందర్, మారపల్లి ప్రభాకర్, పటేల్ నర్సింహా రెడ్డి, గాలి నగేష్, మామిడి జంపయ్య, మామిడి తిరుమలయ్య, వార్డ్ మెంబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మందుపద్మావతి మానవత్వ దాతృత్వం మహోన్నతం





- ప్రముఖుల మన్ననలు పొందుతున్న ఆమె సేవా కార్యక్రమాలు
- దుప్పట్ల పంపిణీ అభినందనీయం
సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్

(,ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

మిర్యాలగూడ పట్టణంలో హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన మందపద్మావతి దాతృత్వం మహోన్నతమైనదని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివరి?ంచారు. ఆమె నిర్వర్తిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. నూతన సంవత్సరం సందరరేగా న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంబాల శివలీల ఆధ్వర్యంలో మంద పద్మావతి ఆర్థిక సహకారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 25 కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. ఎముకలు కొరికే చలికాలంలో పలు కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేసేందుకు ముందుకొచ్చిన దాత మంద పద్మావతిని ఆయన అభినందించారు. యువత సాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్ష్మీ బాయి, సరళ, జానీ పాషా,

# సాయిమందిరానికి రూ.3లక్షల విరాళం ప్రకటించిన దేవినేని సీతారామయ్యమాధవి దంపతులు

- సాయిమందిరం నిర్వాకులు దేవినేని రవికుమార్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి01

మునగాల: మండలకేంద్రంలో శివారులో గల శ్రీహరిహరసుత అయ్యప్పదేవాలయం ప్రాంగణంలో గల సాయిమందిరానికి, మునగాల గ్రామానికి చెందిన దేవినేని సీతారామయ్య-మాధవి దంపతులు గురువారం రూ.3లక్షల విరాళం ప్రకటించారు. సాయి మందిరంలో గల శ్రీషిర్డి విగ్రహానికి సింహాసనం, మకరతోరణం ఏర్పాటు చేసేందుకు ఈ మొత్తాన్ని వినియోగించాలని దాత కోరినట్లు సాయిమందిరం నిర్వాహకులు దేవినేని రవికుమార్ తెలిపారు.సాయిమందిరానికి నిరంతరం ఆర్థికసాయం చేసి అభివ ృద్ధి చేస్తున్న సీతరామయ్య దంపతులను సాయిభక్తులు అభినందించారు.

# దేవరకొండ మున్సిపాలిటీ వార్డుల వారీ ముసాయిదా ఓటరు జాబితా విడుదల

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మునిసిపాలిటీలో గురువారం ఉదయం 10 గంటలకు ముసాయిదా జాబితా పురపాలక సంఘ కార్యాలయం లో ప్రకటించిన కమిషనర్, దేవరకొండ మున్సిపాలిటీమున్సిపల్ కార్యాలయం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం , తహసీల్దార్ కార్యాలయం, కలెక్టరేట్ లో జాబితా అందుబాటులోఓటరు వివరాల్లో మార్పులు చేర్పులు అభ్యంతరాలకు పురపాలక సంఘ కార్యాలయం లో ఫిర్యాదుల కేంద్రంలో (హెల్ప్ డెస్క్) స్వీకరించబడును..ఓటర్లు రాజకీయ పార్టీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి.




# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ని కలిసిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు - రవీంద్ర కుమార్

దేవరకొండ నీలగిరి వార్త

మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. ఆయన వెంట బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు కోసం రాజీలేని పోరాటం

- రాజ్యాంగపు నాలుగో స్తంభానికి గూడు లేదనటం భావ్యమా?
- నూతన సంవత్సరంలో మంత్రుల మనసులు మారాలని ఆకాంక్ష
- న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని టిడబ్ల్యూజేఎఫ్ స్పష్టం

**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 1:**

ప్రజాస్వామ్యాని ప్రజాస్వామ్యానికి కాపలా దారులుగా నిలిచే జర్నలిస్టులకే నేడు నివాస భద్రత లేకపోవడం అత్యంత దురదృష్టకరమని, ఖమ్మంలోని 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు సాధించే వరకు రాజీలేని పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. నూతన సంవత్సరం కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే కాదని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం మరింత ద ృఢమైన ఉద్యమాలకు నాంది కావాలని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన 325 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయడం సహించేది లేదని హెచ్చరించారు. ఇళ్ల స్థలాల అంశంలో పాలకులను, అధికారులను నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సాగుతున్న పోరాటం రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, వ్యక్తిగత లాభాల కోసం కూడా కాదని సంతోష్ చక్రవర్తి స్పష్టంగా తెలిపారు. ఇది సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల జీవన భద్రత, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం సాగిస్తున్న న్యాయపోరాటమని అన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవకుండా కొనసాగితే ప్రశ్నించడం జర్నలిస్టు వ ృత్తి బాధ్యతేనని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అరవపల్లి నగేష్ జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ గారికి జిల్లా అధ్యక్షుడు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా, సంఘటితంగా ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామక ృష?, కోశాధికారి అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగక ృష?, సంతోష్ , సతీష్ , కొదుమూరి భద్రయ్య, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప, కుంభం రవికుమార్, మణిదీప్, దిలీప్, తనుష్, వివేక్, నవీన్, అవినాష్, షకీల్, విగ్నేష్, నరేందర్, స్వర? కుమార్, కాశీరాం, అఖిల్, రఫీ, భూక్య విగ్నేష్, అశోక్, సందీప్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి ప్రజా పాలన

- తుంబూరు దయాకర్ రెడ్డి
- క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 1:**

ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలంగాణ రెవెన్యూ, గ ృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అందుతున్న సంక్షేమ పథకాల ఫలాలు నూతన సంవత్సరంలో కూడా ప్రతి అర్హుడికి చేరాలని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా పాలనలో రెండేళ్ల కాలంలోనే "మంత్రి పొంగులేటి మార్క్" స్పష్టంగా కనిపిస్తోందని, సొంత నియోజకవర్గం పాలేరుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లోనూ సంక్షేమ పథకాల అమలులో ఆయన ప్రత్యేక ముద్ర వేశారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు టీజేఎఫ్ అండగా ఉంటుంది

- టియుడబ్ల్యూ జే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 1:**

జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టిజెఎఫ్ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోటి ఆదినారాయణ అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్ )జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ (టీజేఎఫ్) మహాసభ గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ఎంతటి కష్టం వచ్చినా తమ యూనియన్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు, హెల్త్ కార్డుల ఇతర జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో పాలక పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం చేసే ఉద్యమాలలో తమ యూనియన్ ముందుంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే ఆందోళన కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ కమిటీ చేపట్టిన పలు అభివ ృద్ధి కార్యక్రమాలతో ప్రెస్ క్లబ్ సుందరంగా రూపు దిద్దుకుందని ఇదే సమిష్టి క ృషితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

**ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి**

గురువారం జరిగిన ప్రెస్ క్లబ్ కమిటీ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ (టీజేఎఫ్) కమిటీ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కీ గోపి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ముత్యాల కోటేశ్వరరావు, పోన్నేబోయిన పానకాలరావు, వి5 యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్ .వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా , మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, దండాల ప్రభాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శులుగా నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, ఈసీ మెంబర్లుగా ఎ .మురళి, లక్ష్మణ్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, శంకర్,అప్పారావు, విశ్వ సేన రవీందర్, రోసి రెడ్డి, శ్రీధర్, రాజేంద్రప్రసాద్ తోపాటు మొత్తం 21 మందితో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, మహిళ ప్రతినిధి వంగూరి ఈశ్వరి, గోవింద్ ,నాయకులు పెంటి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్,నాగరాజు, ఐలయ్య, ప్రసాద్, ఆదినారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.




# న్యాయవాదులు సేవా దృక్పథం కలిగి ఉండాలి

- జూనియర్ సివిల్ జడ్జ్ కీర్తి చంద్రిక రెడ్డి

**ఇల్లందు, నీలగిరి వార్త జనవరి1:**

న్యాయవాదులు ప్రజలకు సత్వర న్యాయం అందించడమే కాకుండా సేవా ద ృక్పథంతో కూడా పనిచేయాలని ఇల్లందు జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. గురువారం సీనియర్ నోటరీ న్యాయవాది దంతాల ఆనంద్ ఆధ్వర్యంలో రూపొందించిన టెలిఫోన్ డైరెక్టరీని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి ఉపయోగపడే విధంగా టెలిఫోన్ డైరెక్టరీని రూపొందించి ఉచితంగా అందజేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. న్యాయవాదులు కేసులకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తన న్యాయవ ృత్తి ప్రారంభం నుంచే దంతాల ఆనంద్ ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను న్యాయవాదులు, పట్టణ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి మెజిస్ట్రేట్ టి.ఇందిరా, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొని దంతాల ఆనంద్‌ను అభినందించారు.



# ప్రగతి సారథికి 'నవ' శుభాకాంక్షలు

- సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, నీలగిరి వార్త జనవరి 1:**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతన సంవత్సర సందడి ఉప్పొంగింది. నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన వేళ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర రెవెన్యూ, గ ృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇద్దరు నేతలు ఆత్మీయంగా కరచాలనం చేసుకుని, కొత్త ఏడాదిలో ప్రజా పాలనను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# వరంగల్ జిల్లా ప్రధాన కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం మన వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ కొండా మురళీధర్ రావు కొండా సురేఖ మంత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వారి ప్రియ శిష్యుడు అయిన గోపాల నవీన్ రాజు కి జన్మదిన వేడుకలు వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోపాల నవీన్ రాజు కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ కేక్ కట్ చేయడం జరిగినది అన్న ప్రసాద వితరణ సుమారు 800 మందికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమములో పాల్గొన్న వారు వర్తక సంఘం మరియు వ్యాపారస్తులు వర్తక సంఘం ప్రెసిడెంట్ జారతి శ్రీని వాస్, సెక్రెటరీ గులాం సర్వర్ మున్న, కోశాధికారి మల్లూరి బాబురావు, కార్పొరేటర్ చింతాకుల అనిల్, సోమిశెట్టి ప్రవీణ్,మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ బాబు, మీసాల ప్రకాష్, కాసర్ల రాజు, కర్ర వెంకటేశ్వరరావు, పర్ష వీరన్న, రాయిశెట్టి శ్రీనివాస్,సాతరాశి నాగరాజ్,బత్తుల నవీన్,పిన్న మల్లేశం, గుర్రాల మోహన్, పిన్న రాజేష్, అరికాల రమేష్, జక్కుల రవి, చుక్క రవి, షాబాద్ సందీప్, యోగి తదితరులు పాల్గొన్నారు.



# 40వ డివిజన్లోనీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జనవరి 2026 నూతన సంవత్సర సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కేకును కట్ చేశారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు లు ప్రజా సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమంలో అన్నియు ఈ సంవత్సరం విజయవంతం కావాలని ఈ సంవత్సరంలో జరుగు మున్సిపల్ జెడ్పిటిసి ఎంపీటీసీ ఇతర ఎన్నికలు ఏది జరిగినా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని మరుపల్ల రవి అన్నారు రెడ్డి కార్యక్రమంలో మాజి కార్పొరేటర్ మరు పల్ల భాగ్యలక్ష్మి మరుపల్ల గౌతం గుల్ల పెల్లి కర? ఆవునూరు సునీత శెట్టి మోహన్ పోలేపాక రాజన్ బాబు చీర రమేష్ టం టం నరసింహ పోలేపాక మల్లేశం చింతపట్ల ప్రశాంత్లు ఉన్నారు.




# ఆర్ట్స్ కళాశాలలో నూతన సంవత్సరం వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొత్త సంవత్సరం కళాశాలలో పనిచేసే అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులందరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలు, విద్యా ప్రగతిని అందించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో కళాశాల మరింత అకాడమిక్ అభివ ృద్ధి సాధించాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ కరుణాకర్ రావు, డాక్టర్ కనకయ్య, డాక్టర్ శేషు, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ శ్రీదేవి, శ్రీలత, డాక్టర్ విజయ్ అలాగే విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులు జీతాలు తీసుకోవద్దు

- పాశం అనిల్ సామాజిక కార్యకర్త ఆరోపణ..

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**



కరీంనగర్ పట్టణంలో అంబేద్కర్ క్లబ్ లో అనిల్ కుమార్ మాట్లాడుతూ. ప్రజా ప్రతినిధులకు జీతాలు ఇవ్వద్దని సూచించారు, పేద మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య, విద్య, ఇవ్వాలని రాజ్యాంగంలో రాసిన కూడా ప్రజాప్రతినిధుల చేతుల్లో విద్య ,వైద్యం, నాయకుల గుప్పిట్లో ఉన్నాయి రాజకీయ నాయకుల చేతిలో నడుస్తున్న విద్యాసంస్థలు , మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందకుండా కార్పోరేట్ వ్యవస్థను నడిపిస్తున్న రాజకీయ నాయకుల చేతిలో బలైతున్న ప్రజలు, ప్రభుత్వం విద్యా ,వైద్యం ఉచితంగా అమలు చేస్తుందో అప్పుడే మధ్యతరగతి ప్రజలు బాగుంటారని పాశం అనిల్ సామాజిక కార్యకర్త పేర్కొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

- సంఘం అధ్యక్షుడిగా ఆరె రాజు ముదిరాజ్
- పెద్దమ్మ గుడి చైర్మన్ గా ఆరె అనిల్ ముదిరాజ్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా ఆరె రాజు,ఉపాధ్యక్షుడిగా లాలశంకర్,క్యాషియర్ గా చొక్కాల రాజయ్య, ముఖ్య కార్యదర్శిగా పిట్టల బాబు, కార్యదర్శిగా ఆరె లక్ష్మణ్, సలహాదారునిగా చొక్కాల అనిల్,పెద్దమ్మ గుడి చైర్మన్ గా ఆరె అనిల్, ఉపాధ్యక్షుడిగా కర్నాల గంగాధర్ సలహాదారులుగా లాల భద్రయ్య,గంగు సురేష్, గుమ్మడి భాస్కర్,చోక్కాల విజయ్ లను గురువారం ముదిరాజ్ సంఘం సభ్యులు ఎన్ను కున్నారు.సంఘంతో పాటు ఆలయ అభివ ృద్ధికి క ృషి చేస్తామని నూతన కార్యవర్గం సభ్యులు మీడియాకు తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఐక్యమత్యంతో ముందుకు వెళ్తామన్నారు. నూతన కార్యవర్గం నూతన సంవత్సరం రోజున ఏర్పడడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్ సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## తిప్పాపూర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకల్లో ప్రభుత్వ విప్

- ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో నూతన సంవత్సరం సందరరేగా వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేసిన నూతన సంవత్సరం వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులుగా ఎన్నికైన ఆటో యూనియన్ సభ్యులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు ఇచట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాజీ కౌన్సిలర్ ఇప్పపుల అజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ ను కలిసిన బీజేపీ సీనియర్ నాయకుడు పైడి ఎల్లారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి: గవర్నర్ ను కలిసిన బీజేపీ సీనియర్ నాయకుడు పైడి ఎల్లారెడ్డి...హైదరాబాద్ లోక్ భవన్లో గవర్నర్ జిషు? దేవ్ వర్మను గురువారం కామారెడ్డి జిల్లాకు చెందిన బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు, ప్రముఖ శాస్త్రవేత్త డా.పైడి ఎల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ, ప్రజా సంక్షేమాలలో భాగస్వామ్యం కావాలని గవర్నర్ తెలిపినట్లు ఆయన వివరించారు.



# భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- భీమేశ్వర ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి పూజలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్ర వాల్ ఆదేశించారు భీమేశ్వర ఆలయంలో స్వామివారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే దర్శిం చుకునేందుకు గురువారం వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, వేము లవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాభాయ్ ని అర్చకులు స్వామి వారి ప్రసాదం అందజేసి ఆశీర్వచనం అందజేశారు.

### ఏర్పాట్ల పరిశీలన

సమ్మక్క సారలమ్మ జాతర, మహా శివరాత్రి నేపథ్యంలో ఆలయంలో తాగు నీటి సరఫరా, ప్రసాదం కౌంటర్ వద్ద ఏర్పాట్లు, పార్కింగ్ ఏరియా, టాయిలెట్లు, షవర్ స్నానాల ఏర్పాట్లను, కోడె మొక్కుల టికెట్ కౌంటర్, వీఐపీ, వీవీఐపీ, ప్రత్యేక దర్శనం క్యూలైన్లు, నీటి సరఫరాకు ఏర్పాట్లను కాలినడకన తిరుగుతూ ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.బద్ది పోచమ్మ ఆలయం వద్ద నూతన భవనం స్లాబ్ పనులు పూర్తి చేసి, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.భీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు పరిశీలనలో ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.







## వేములవాడలో ఉచిత అక్యుప్రెషర్, సుజోక్ థెరపీ హెల్త్ క్యాంప్ ప్రారంభం

- మందులు లేకుండానే దీరికాలిక వ్యాధులకు చికిత్స బీసీ సాధికారిత సంఘం చొరవ- జనవరి 6 వరకు మున్నూరు కాపు సత్రంలో ఉచిత వైద్య శిబిరం: సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర సంఘ భవనంలో బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అక్యుప్రెషర్, సుజోక్, అయస్కాంత మరియు వైబ్రేషన్ థెరపీ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేందర్ ఈ క్యాంపును ప్రారంభించి వివరాలను వెల్లడించారు. ఎలాంటి మందులు వాడకుండా, కేవలం శరీరంపై ఒత్తిడి కలిగించే శాస్త్రీయ పద్ధతులు మరియు అయస్కాంత చికిత్స ద్వారా మొండి వ్యాధులను నయం చేయవచ్చని వారు పేర్కొన్నారు. జనవరి 1 నుండి 6వ తేదీ వరకు కొనసాగే ఈ శిబిరంలో నిపుణులైన డాక్టర్లు ముకేష్ చౌదరి డిపీటీ గురుప్రీత్ సింగ్ డిపీటీ లు రోగులకు చికిత్స అందిస్తారు.ముఖ్యంగా మోకాళ్ళ నొప్పులు, ఊబకాయం, రక్త పోటు, మధుమేహం, గ్యాస్, మలబద్ధకం, వెన్నునొప్పి, కీళ్ళ నొప్పులు, సయాటికా, పక్షవాతం, డిప్రెషన్ మరియు కంటి, ముక్కు, చెవి సంబంధిత సమస్యలతో బాధ పడేవారు ఈ అవకాశాన్ని వినియోగి ంచుకోవాలని కోరారు. చికిత్స పూర్తిగా ఉచితమని, కేవలం ఒకసారి రిజిస్ట్రేషన్ ఫీజుగా 100 రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని డాక్టర్లు తెలిపారు. శిబిరం ప్రతిరోజూ ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు, తిరిగి సాయంత్రం 4:00 నుండి రాత్రి 8:00 గంటల వరకు నిర్వహించబడుతుంది.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి మారం కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్తో పాటు బీసీ సంఘం నాయ కులు కూరగాయల మల్లేశం, కందుకూరి రామాగౌడ్, నామాల పోశెట్టి, సిరిగిరి రామచంద్రం, కొండ కనుకయ్య, కదార్ల







రాములు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

- బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు
- నూతన సంవత్సరంలో బీసీ జనాభ దామాషన బీసీలకు రాజకీయంగా,విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో,ప్రమోషన్లలో రావాల్సిన వాటా-కోటా ఇవ్వాలని విజ్ఞప్తి!
- బీసీల ఆత్మ గౌరవంకై,హక్కుల సాధనకై బీసీలు సమిష్టిగా, సమన్వయంతో పోరాడాలని కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు విజ్ఞప్తి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

2026 నూతన సంవత్సరం శుభ సంద రరేగా బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్య ంలో,బీసీ సాధికారిత సంఘం కార్యాల యంలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలను జరిపి,కేక్ కట్ చేసి పలువురికి కేక్ తినిపించి కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సం ఘం, పొలాస నరేందర్ ఇంచార్జి బీసీ సాధి కారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు, కూరగాయల కొమురయ్య,మారం కుమా ర్, సిరిగిరి రామచంద్రం,కందుకూరి రా మా గౌడ్,కొండ కనుకయ్య,ఇల్లందుల వెంకటేష్,నామాల పోశెట్టి తదితరులు పలువురికి శుభాకాంక్షలు తెలిపారు.కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ నూతన సంవత్సరంలో బీసీల సమస్యలు పరిష్కారం కావాలని సమస్యల సాధనకు బీసీలు సంఘటితంగా పోరాడాలని, ఐక్య మత్యమే మహాబలమని కొండ దేవయ్య పటేల్ అన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలందరు ఆయురారోగ్యాలతో పాటుగా, సుఖ సంతోషాలతో జీవించాలని,పాడి పం టలు సమ ృద్ధిగా పండాలని ఆ రాజరా జేశ్వర స్వామి వారిని కోరుకు ంటున్నా నన్నారు.పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ మాట్లాడుతూ,నూతన సంవత్సరంలో బీసీ సోదర, సోదరీమణులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా,ప్రమోషన్ల పరంగా తదితర అన్ని రంగాల్లో మరింత అభివ ృద్ధి చెందాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు బీసీ సమస్యలను ఏమాత్రం జాప్యం చేయకుండా పరిష్కరించాలని నరేందర్ అన్నారు.కూరగాయల కొము రయ్య జిల్లా బీసీ ఉపాధ్యక్షులు మాట్లా డుతూ రాజన్న సిరిసిల్లా జిల్లాలో బీసీల్లో వచ్చిన రాజకీయ చైతన్యం తో 260 మంది సర్పంచులు గాను,120 మంది సర్పంచులు గెలుపొందడం బీసీలకు గర్వకారణమని వారందరకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ నేతలు కూరగాయల కొమురయ్య కందుకూరి రామాగౌడ, మారం కుమార్, ఇల్లందుల వెంకటేష్, కొండ కనుకయ్య, సిరిగిరి రామచంద్రం, కదారి రాములు,ఉయ్యాల భూమయ్య, నామాల పోషెట్టీ, చింతల కోటి రామ









స్వామి గౌడ్,బుర్ర దశాగౌడ్,కుంభం రవీం దర్,బొందిల మహేష్,చేను హెలపతి, ముద్రకొల నర్సయ్య,ముద్రకొలు లింబాద్రి, ఇన్నారపు బుర్ర లక్ష్మి రాజం ఉన్నారు.

## వేములవాడ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ భీమేశ్వర స్వామిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు 2026 సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని భీమేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. వారి వెంట ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉన్నారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఇచట మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు మరియు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాజీ కౌన్సిలర్ బింగి మహేష్ ఆలయ అధికారులు సిబ్బంది కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# న్యూ ఇయర్ వేళ కామారెడ్డిలో విషాదం

- ప్రమాదంలో యువకుడు మృతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో అందరూ సంతోషంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకుంటున్న వేళ విషాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఈ ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామానికి చెందిన గోపు నరేష్ (30) కామారెడ్డి పట్టణంలో నివాసం ఉంటున్నారు. నరేష్ కు ఏడాదిన్నర క్రితమే ప్రస్తుత భిక్కనూర్ సర్పంచ్ కూతురితో వివాహం జరిగింది. అయితే నరేష్ ఉద్యోగ రీత్యా హైదరాబాదులో ఉంటున్నట్టుగా తెలుస్తోంది. న్యూ ఇయర్ సందర్భంగా కామారెడ్డికి వచ్చిన నరేష్ గుమస్తా కాలనీ నుంచి ఇంటికి వెళుతుండగా కలెక్టరేట్ సమీపంలోని జయశంకర్ కాలనీ వద్దకు రాగానే కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో నరేష్ ఒక్కడే ఉన్నాడు. అయితే గత కొద్దిరోజులుగా నరేష్ కారు స్టీరింగ్ సరిగా పనిచేయడం లేదని సమాచారం. రెండు నెలల క్రితం స్టీరింగ్ రిపేర్ చేయించినా సరిగ్గా చేయకపోవడం వల్ల గురువారం స్టీరింగ్ గట్టిగా పట్టుకోవడం వల్లనే ప్రమాదం



జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బంది అధికారుల సమక్షంలో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహణ

- జిల్లా ప్రజలకు, సిబ్బంది మరియు పోలీస్ కుటుంబాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ
-గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరంలో కూడా ఐక్యత, నిబద్ధత మరియు కమిట్‌మెంట్‌తో అందరూ విధులు నిర్వహించాలి
- సాంకేతిక పరిజ్ఞానం, సమగ్రతతో ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలి
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నూతన సంవత్సరం 2026 సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ, అధికారులు, పోలీస్ సిబ్బంది సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పుష్ప గుచ్ఛం, పూల మొక్కలు అందజేసి జిల్లా ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. గత సంవత్సరం లో చాలా వరకు రోడ్డు ప్రమాదాలను మరియు 64 మరణాలను తగ్గించగలిగాము. ఆదేవిధముగా ఇతర రాష్ట్రాల గ్యాంగ్ లు అన్నింటినీ పట్టుకొని వారిని జైలుకు పంపడమే కాకుండా వారిపి పిడి ఆక్ట్ కూడా నమోదు చేశాము. వర్ష విపత్తు సమయంలో కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు సమయస్ఫూర్తి, సమన్వయముతో పనిచేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడినారు. జిల్లా పోలీసు శాఖలోని ప్రతి ఒక్కరి సేవ భావాన్ని దేశ నలుమూలల నుండి ప్రశంసలు అందుకున్నాము. ఇకపై కూడా జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణలో



ప్రజలకు మరింత చేరువగా ఉండి, సమన్వయం మరియు సమగ్రతతో విధులు నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, మహిళలు మరియు పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జిల్లాను శాంతియుతంగా నిలబెట్టేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. విధుల నిర్వహణలో సిబ్బంది ఒక కుటుంబంలా ఐక్యతతో, కృషి మరియు కమిట్‌మెంట్‌తో పనిచేయాలని అందరిని ప్రోత్సహించారు. కిడ్స్ విత్ ఖాకీ అనే కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నందున ఇంకా ఈ కార్యక్రమం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు రోడ్డు భద్రత, పోలీసు విధులు, చట్టాలపై మరింత అవగాహన తీసుకు వస్తామని తద్వారా భద్రతతో కూడిన కామారెడ్డి ని సాదిద్దామని తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ కె. నర్సింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డి , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ మధుసూదన్, జిల్లాలోని సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు మరియు ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు కు సన్మానం చేసిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో గురువారం రోజున సర్పంచ్ చిలుక బాబు ను పాఠశాలలో ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ చిలుక బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థి విద్యార్థులు అనంతపల్లి గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రేమ్ సాగర్ రెడ్డి ఉపాధ్యాయులు శ్రీనివాసచారి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని బీబీపేట మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ చంద్రా గౌడ్ లు కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా నాయకులు అబ్రబోయిన స్వామి కలిశారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, శాంతి సౌభాగ్యాలు నెలకొని, ప్రతి ఇంట్లో వెలుగులు వెల్లివిరియాలని ప్రార్థించారు. కొత్త ఏడాది ఆశలు, లక్ష్యాలు నెరవేరేలా ముందుకు సాగాలని పిలుపునిస్తూ, ప్రజల శ్రేయస్సే తమ రాజకీయ లక్ష్యమని నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు శుభాకాంక్షలు తెలిపిన వంగపల్లి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను యాదగిరి గుట్టలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఐవిఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి. గురువారం ఈ సందర్భంగా అంజయ్య స్వామి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకునే ఆపద్బాంధవుడు , బీర్ల ఐలయ్యకు కాచారం రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ నూతన సంవత్సరంలో ఆలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.



## గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ శంకర్ రెడ్డి బర్త్‌డే సంబరాలు

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 01:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో యువకులు, నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి ఆనందోత్సాహాల మధ్య శంకర్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల సందర్భంగా మండల కేంద్రం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు, నాయకులు మాట్లాడుతూ శంకర్ రెడ్డి మృదుస్వభావి, అన్నా అంటే అండగా నిలిచే వ్యక్తి అని కొనియాడారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, మంచి మనసుతో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణలో ఆయన సేవలు ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. అటువంటి వ్యక్తి జన్మదిన వేడుకలు నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని వారు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా శంకర్ రెడ్డి మరిన్ని ఉన్నత స్థాయికి చేరుకొని ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.



## గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో తరలించి మానవత్వం చాటిన సర్పంచ్

- సర్పంచ్ గద్దల విమల రాజయ్య సేవలకు గ్రామస్తుల ప్రశంసలు
- అపదలో ఆదుకున్న ప్రజాప్రతినిధి

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 01 :**

మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ గద్దల విమల రాజయ్య. రామగుండానికి చెందిన రాకేష్ అనే వ్యక్తి బ్రాహ్మణపల్లి అంబేద్కర్ కాలనీ సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా అదుపుతప్పి కిందపడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనను గమనించిన బ్రాహ్మణపల్లి సర్పంచ్ గద్దల విమల రాజయ్య వెంటనే స్పందించి అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందేలా చూసి, అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు.సర్పంచ్ చూపిన మానవీయతకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, అపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన తీరు అభినందనీయమని కొనియాడారు. ప్రజాప్రతినిధి అంటే ఇలాగే ఉండాలని పలువురు ప్రశంసలు కురిపించారు. గద్దల విమల రాజయ్యకు సహకారంగా అంతర్గాం మండల బీజేపీ జనరల్ సెక్రటరీ కొల్లూరి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దల శంకర్, చిలుక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.







# పరులకు సహాయ పడటం అభినందనీయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ గురువారం కుటుంబ సమేతంగా నూతన సంవత్సరం సందర్భంగా నందమూరి రోడ్డులో ఆశ్రయ ఫౌండేషన్ ను సందర్శించారు వృద్ధులకు రోగులకు పళ్ళు పంపిణీ చేసి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి వర్యులు కె.ఎస్ జవహర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఆశ్రయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ పల్లవి కు ప్రత్యేకంగా అభినందించారు. ధర్మశాల సంరక్షణ కోసం వారు పడుతున్న తపన, చేస్తున్న కృషి నిజంగా అభినందనీయం అని, వారి సేవా తత్పరత ఇలాగే కొనసాగుతూ, మరెంతో మందికి అండగా నిలవాలని చైర్మన్ జవహర్ కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఆశిష్ లాల్ ఆశ్రయ ఫౌండేషన్ నిర్వాహకులు విజయకుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఈ ఏడాది ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు 2026 నూతన సంవత్సరంలో కొవ్వూరు నియోజకవర్గ ప్రజలందరికీ జీవితాలలో కొత్త వెలుగు నింపాలని ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆకాక్షించారు కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టిడిపి,జనసేన,బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులుకార్మిక ఉపాధ్యాయ సంఘాలు పలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఒక్కొక్కరిని ఆప్యాయతంగా పలకరించి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దిసబ్యా కమిటీ సభ్యులు కంఠ మణి రామక ృష? జొన్నల గడ్డ సుబ్బారాయ చౌదరి మదిపట్ల శివరామక ృష? సూరపనేని చిన్ని సూర్యదేవర రంజిత్ కుమార్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామ కొండబాబు ఆధ్వర్యంలో తెచ్చిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు మరియు పలువురు తెచ్చిన కేక్ కట్ చేసే సంబరాలు జరిపారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతోముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ సార్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం జన రంజిక పాలనలో మరన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలై ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర నియోజవర్గ సర్పంచులు మండల పార్టీ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొని శాసనసభ్యులకు దిసభ్య కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# నామన పరమేశ్వరరావు కు ప్రగతి ప్రదాత బిరుదుతో సత్కారం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండల టీడీపీ సీనియర్ నాయకులు, ప్రస్తుత పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి అయిన నామన పరమేశ్వరరావు ను తాళ్లపూడి ప్రగతి ప్రదాత అనే బిరుదు తో సత్కరించారు. శ్రీరామ్ లైఫ్ ప్రతినిధి పోసిబాబు.జి కుటుంభం సభ్యులు సమక్షం లో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా జరిగిన కార్యక్రమం లో ఎమ్మెల్యే ముప్పిడి, వెంకటేశ్వరరావు ద్విసభ్య కమిటీ నాయకులు కంఠ మణి రామక ృష?, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, వైశ్య ప్రముఖులు సింహాద్రి జనార్దన్ రావు లు సమక్షం లో పరమేశ్వరరావు సుగుణ దంపతులను ఘనంగా సత్కరించి ప్రగతి ప్రదాత అనే బిరుదు ప్రకటించారు. గ్రామం లోని ప్రముఖులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# దేశ సేవకులతో నూతన సంవత్సరం: మాజీ సైనికులు, డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఘనంగా జరుపుకున్న వేడుక

**మార్కాపురం జనవరి 1 నీలగిరి వార్త ప్రతినిధి**

దేశానికి అంకితభావంతో సేవ చేసిన మాజీ సైనికులతో కలిసి నూతన సంవత్సరాన్ని ఘనంగా జరుపుకున్న వేడుకలు గురువారం మార్కాపురం పట్టణంలోని జై జవాన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘ భవనంలో నిర్వహించబడ్డాయిఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన తనతోటి మాజీ సైనికులతో స్నేహపూర్వక వాతావరణంలో నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మాజీ సైనికుల సంఘ అధ్యక్షుడికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ, "దేశ రక్షణ కోసం అంకితభావంతో సేవలందించిన మాజీ సైనికుల త్యాగాలు అమూల్యం. సమాజం వారి సేవలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలి. వారికి తగిన గౌరవం మరియు సహకారం అందించడం ప్రతి ఒక్కరిపై బాధ్యత" అని చెప్పారు.

అదేవిధంగా ఆయన, ప్రకాశం జిల్లా మీడియా మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు జిల్లా ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో పాల్గొన్న పలువురు మాజీ సైనికులు కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా, స్నేహపూర్వకంగా నిర్వహించారు.



# 37వ జాతీయ రహదారి భద్రత మాసం: మార్కాపురంలో 30 రోజుల అవగాహన కార్యక్రమం ప్రారంభం

**మార్కాపురం జనవరి 1 నీలగిరి వార్త ప్రతినిధి**

37వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాల సందర్భంగా 1 జనవరి 2026 నుండి 31 జనవరి 2026 వరకు నిర్వహించబడే ప్రత్యేక కార్యక్రమాన్ని మార్కాపురం జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ పి. రాజబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, రోడ్డు చోదకులు, మరియు సామాన్య ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన పెంచడం, పాటించవలసిన నిబంధనలు తెలియజేయడం లక్ష్యంగా ఉంది.పోలీస్, ఆర్ %డ% బి, పంచాయితీ రాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు, నేషనల్ హైవే, ఎన్‌జియోలు సహా అనేక ప్రభుత్వ మరియు స్వఛ్ఛంద విభాగాలు ఈ కార్యక్రమంలో 30 రోజులపాటు పాల్గొంటాయి. ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మరియు మార్కాపురం జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీ చందన ఆదేశాల మేరకు, 1 జనవరి 2026న "డ్రంక్ అండ్ డ్రైవ్" అవగాహన కార్యక్రమం ప్రారంభించబడింది.మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధం. మోటార్ వాహన చట్టం సెక్షన్ 185 ప్రకారం, మద్యం తాగి డ్రైవ్ చేసినవారికి ఆరు నెలల జైలు శిక్ష లేదా ?10,000 జరిమానా విధించవచ్చు, లేదా రెండూ కలిపి శిక్ష కలిగి ఉండవచ్చు. అలాగే, సెక్షన్ 19 ప్రకారం మూడు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయబడుతుంది. ఈ విషయాలను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. మాధవరావు వివరించారు.30 రోజుల కార్యక్రమం ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచడం, ప్రమాదాలు తగ్గించడం మరియు సురక్షిత డ్రైవింగ్ అలవాట్లను ప్రజల్లో రూపకల్పన చేయడం లక్ష్యంగా ఉంది.



# షిరిడి సాయిబాబా ఆశీస్సులతో 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

## - నెహ్రూ బజార్ బాబా మందిరంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.

**మార్కాపురం జనవరి 1 నీలగిరి వార్త ప్రతినిధి.**

నెహ్రూ బజార్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో నూతన సంవత్సరం సందర్భంగా 2026వ సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీక ృష? హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నూకాల వెంకటరమణ, మందిర కార్యదర్శి గోపాలుని హరిహరరావు, అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కోశాధికారి పి.ఎల్.ఎన్.వి. నాగరాజు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో సాయి భక్తులు ఈ కార్యక్రమానికి హాజరై సాయినాథుని ఆశీస్సులు పొందారు.నూతన సంవత్సర శుభారంభంలో భాగంగా ఈరోజు ఉదయం నుంచే సుమారు రెండు వేల మంది భక్తులు శ్రీ సాయినాథుని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు సాయి నామస్మరణలతో మందిర ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.



# రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు: వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మొహిద్దిన్

**మార్కాపురం జనవరి 1 నీలగిరి వార్త ప్రతినిధి.**

రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం అనుభవాలను పాఠాలుగా తీసుకొని, కొత్త సంవత్సరంలో కొత్త ఆశయాలు, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించిన ఆయన, నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావాలని కోరారు. దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజల సంక్షేమం మరియు సామాజిక శ్రేయస్సు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు.అలాగే, కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు అందించాలని, యువతకు మంచి అవకాశాలు లభించాలని, రైతులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు శుభ ఫలితాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.



# కొత్త సంవత్సరం రోజే అబద్ధాలతో షురూ

## - హరీష్, కెటిఆర్‌పై ఎంపి చామల మండిపాటు

**హైదరాబాద్,జనవరి1నీలగిరి వార్త ప్రతినిధి.**

నూతన సంవత్సరం తొలి రోజునే కేటీఆర్ గోబెల్స్ ప్రచారాన్ని మొదలు పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఓవైపు హరీష్ రావు.. మరోవైపు కేటీఆర్ కలిసి కాంగ్రెస ప్రభుత్వం, ప్రజా పాలనపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్ రావు.. కృష్ణా, గోదావరి నదీ జలాలు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని.. కేటీఆర్ వచ్చి రైతులకు యూరియా సరఫరాపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై వాస్తవాలు మాట్లాడాలని.. తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు భూస్థాపితం చేశారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని 8 సీట్లలో గెలిపించి గుండు సున్నా తెచ్చుకుందని ఎద్దేవా చేశారు ఎంపీ చామల. రైతులకు యూరియా కోసం ధర్నాలు చేశామని.. కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడి యూరియా తెప్పించామన్నారు ఎంపీ చామల. 2024-2025 సంవత్సరానికి వానాకాలం పంటకు 9.66 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి తెప్పించామన్నారు. యాసంగికి 10.41 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తీసుకువచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఈ స్థాయిలో ఎప్పుడూ యూరియా తేలేదన్నారు. 2025-2026 వానాకాలం పంటకు 9.79 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చామని.. యూరియాను తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా ఫెయిల్ కాలేదన్నారు ఎంపీ. లెక్కలు ప్రజలు తెలుసుకోలేరని కేటీఆర్ జనవరి 1వ తేదీ నుంచే అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేటీఆర్ తప్పుడు సమాచారంతో, తప్పుడు మాటలతో తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టొద్దన్నారు.




# కొందరు నా ఫెయిల్యూర్ కోరుకుంటున్నారు
## రాజాసాబ్ డైరెక్టర్ మారుతి వ్యాఖ్య



సంక్రాంతి బరిలో నిలవనున్న 'ది రాజాసాబ్' ప్రచారంలో మారుతి బిజీగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ హారర్ కామెడీ చిత్రం జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మారుతి ఒక ఆసక్తికర ప్రశ్నకు సమాధానమిచ్చారు. 'మీరు విజయం సాధించకూడదని కొందరు కోరుకుంటున్నారు. ఈ సినిమాకు కూడా ఆదరణ రాకూడదని అనుకుంటున్నారు. వాళ్లు అలా ఎందుకు ఆలోచిస్తున్నారు' అనే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. తాను ఎదిగితే బిజీ అయిపోతానని కొందరు అలా భావిస్తున్నారని అన్నారు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు కోరుకుంటారు. పక్కింటి వాళ్లు కారు కొనుక్కుంటే దానికి ఏదైనా అవ్వాలని కోరుకోవచ్చు. ఈర్ష్య, అసూయ మానవ నైజం. నేను విజయం సాధించి ఎదిగితే వాళ్లకు దొరకనేమో అనే భయంతోనే అలా అనుకుంటారు. నేను ఇప్పుడు చిన్న సినిమాల ఈవెంట్లకు వెళుతున్నాను. ఒకవేళ నాకు భారీ సక్సెస్ వస్తే అలా రానేమో అని వాళ్ల భయం. వాళ్లు అసూయ వల్ల అలా అనుకుంటున్నారు కానీ.. నేను అలా ఆలోచించేవాడిని కాదు. ఈసారి కథ చెబుదామని నా దగ్గరకు వస్తే నేను పట్టించుకోనేమో.. అదే ఫెయిల్ అయితే మనల్ని చూస్తాడని వాళ్లు అనుకుంటున్నారని మారుతి అన్నారు. 'ది రాజాసాబ్' తర్వాత చిన్న సినిమా తీయాలనుకుంటే తీస్తాను. చాలా కథలు ఉన్నాయి. అగ్ర నటుడితో తీశాను కదా.. అన్నీ ఆ స్థాయిలోనే తెరకెక్కించాలి అనే కోరికలు లేవు. నాకు కథ ముఖ్యం. ఏ హీరో సెట్ అవుతారు అనుకుంటే ఆయనతో తీస్తాను. ఎప్పుడూ పని ఉండాలని మాత్రం కోరుకుంటానని చెప్పారు.



## సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో పవన్ కొత్త సినిమా

కొత్త ఆశలు.. అంచనాలతో సినీ తారలందరూ 2026కు స్వాగతం పలికారు. ఈ న్యూ ఇయర్‌కు పవన్ కల్యాణ్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెబుతూ గిఫ్ట్ ఇచ్చారు. ఆయన హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా రానున్నట్లు నిర్మాత రామ్ తాళ్లూరి అధికారికంగా తెలిపారు. పవన్ కళ్యాణ్ పేరు పెట్టిన సంస్థ.. జైత్ర రామ్ మూవీస్ బ్యానర్‌పై ఈ సినిమా రానున్నట్లు పోస్టు పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ఇక ఈ ఏడాది ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నటీనటుల ఖాతాల్లో హిట్‌లు పడాలని కోరుకుంటూ మూవీ టీమ్స్ కొత్త సినిమా పోస్టర్లను షేర్ చేశాయి. అగ్ర, యువ కథానాయకులకు సంబంధించిన కొత్త సినిమాల అప్‌డేట్‌లు, లుక్స్‌తో సినీ ప్రియులు నెట్టింట పండగ చేసుకుంటున్నారు.




## సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'

నవీన్ చంద్ర, దివ్య పిళ్ళై కీలక పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'. శేఖర్ స్టూడియోస్ సమర్పణలో క్షుం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మాణంలో దర్శకుడు కరుణ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రియల్ లైఫ్‌లో జరిగిన పలు సంఘటనలను ఆధారంగా చేసుకుని రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన బజ్‌ను క్రియేట్ చేస్తోంది. న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ నేడు 'హనీ' మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ ఎలిమెంట్స్‌ను కలగలిపి, ప్రేక్షకులను భయపెట్టే విధంగా ఈ సినిమాను తెరకెక్కించినట్లు గ్లింప్స్ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా కథను రూపొందించడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. గ్లింప్స్‌లో కనిపించే విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల ప్రవర్తన అన్ని కలిసి ఓ డిస్టర్బింగ్, మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాయి. నవీన్ చంద్ర పాత్ర చాలా డిఫరెంట్ షేడ్స్‌తో ఉండబోతుందని, దివ్య పి÷-లళై క్యారెక్టర్ కథలో కీలక మలుపులు తిప్పబోతుందనే సంకేతాలు గ్లింప్స్‌లో కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో దివి, రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కరుణ కుమార్ గతంలో రియలిస్టిక్ టచ్‌తో కథలను చెప్పిన అనుభవాన్ని ఈసారి హారర్ జానర్‌లో ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.'హనీ' సినిమా ఫిబ్రవరి 6న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హారర్ సినిమాలకి కరెక్ట్ సీజన్‌లో ఈ సినిమా రావడంతో మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.




## సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'

నవీన్ చంద్ర, దివ్య పిళ్ళై కీలక పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ సైక లాజికల్ హారర్ మూవీ 'హనీ'. శేఖర్ స్టూడియోస్ సమర్పణలో క్షుం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మాణంలో దర్శకుడు కరుణ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తు న్నారు. రియల్ లైఫ్‌లో జరిగిన పలు సంఘటనలను ఆధారంగా చేసుకుని రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన బజ్‌ను క్రియేట్ చేస్తోంది. న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ నేడు 'హనీ' మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలా జికల్ ఎలిమెంట్స్‌ను కలగలిపి, ప్రేక్షకులను భయపెట్టే విధంగా ఈ సినిమాను తెరకెక్కించినట్లు గ్లింప్స్ ద్వారా స్పష్టంగా తెలు స్తోంది. ముఖ్యంగా రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా కథను రూపొ ందించడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. గ్లింప్స్‌లో కనిపించే విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల ప్రవర్తన అన్ని కలిసి ఓ డిస్టర్బింగ్, మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తు న్నాయి. నవీన్ చంద్ర పాత్ర చాలా డిఫరెంట్ షేడ్స్‌తో ఉండబో తుందని, దివ్య పి÷-లళై క్యారెక్టర్ కథలో కీలక మలుపులు తిప్ప బోతుందనే సంకేతాలు గ్లింప్స్‌లో కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో దివి, రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కరుణ కుమార్ గతంలో రియలిస్టిక్ టచ్‌తో కథలను చెప్పిన అనుభవాన్ని ఈసారి హారర్ జానర్‌లో ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెల కొంది.'




## స్పిరిట్ నుంచి ప్రభాస్ లుక్ విడుదల

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' నూతన సంవత్సరం సందర్భంగా డార్లింగ్ అభిమానులకు దర్శకుడు సందీప్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. మూవీలోని ప్రభాస్ లుక్‌ను విడుదల చేశారు. ఇప్పటివరకూ తెరపై చూడని సరికొత్త అవతారంలో ప్రభాస్ కనిపించారు. ఒళ్లంతా గాయాలతో కమిలిపోయి ఉండగా, బ్యాండ్-ఎయిడ్‌లు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడ్డారు. ఆయన ముందు త్రిప్తి దిమ్రి నిలబడి ఉంది. రా అండ్ రస్టిక్‌గా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. చూడడానికి 'యానిమల్'లో రణ్‌బీర్ పాత్ర ఛాయలు కనిపిస్తున్నా, ప్రభాస్ కటౌట్ కావడంతో అంతకు మించిన హైఓల్టేజ్ యాక్షన్ చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. 'ఇండియన్ సినిమా.. మీ ఆజానుబాహుడు/ఆజానుబాహు'ను చూడండి. హ్యాపీ న్యూఇయర్ 2026' అని సందీప్ వంగా పేర్కొన్నారు. 'మీరు ఇప్పటివరకూ ఉన్న దానిని ప్రేమించారు. ఇక నుంచి మీకు తెలియనిదానితో ప్రేమలో పడండి' అని టీమ్ పేర్కొంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. సినిమా ప్రారంభం సందర్భంగా 'సౌండ్ స్టోరీ' పేరుతో ఓ ఆడియో టీజర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ప్రభాస్ అకాడమీ టాపర్ అయిన ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్టు తెలుస్తోంది. పోలీసు అధికారి అయినా రిమాండ్ ఖైదీగా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ జైలర్‌గా ఉన్న ప్రకాశ్‌రాజ్‌కీ, ప్రభాస్‌కీ మధ్య సంభాషణ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఇందుకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్ పంచుతాయని తెలుస్తోంది. ఇదే కథకు ప్రాణమని, మొత్తం సినిమాను మలుపు తిప్పే ఎపిసోడ్ అవుతుందని అంటున్నారు. దీనిపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ఇందులో త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. టి - సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ సంస్థలపై ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు.